# నిరీక్షణ

కథ

- కె. లలితా దేవి



రాయ్‌పూర్ నగరం ఎంతో సుందరంగాను, ప్రశాంతంగాను, అతి నిర్మలంగాను ఉంది. ఆ నగరంలో ఒక పచ్చని తోటలో అనీల్ కూర్చున్నాడు. తోటలోని పచ్చని పైరులు, అందమైన పూల చెట్లు, చల్లగా వీస్తున్న గాలితో ఆ చెట్లన్నీ ఒక వైపుకి వంగి అతనితో ఏదో మాట్లాడుతూ ఉన్నట్లుగా ఉంది. ఆవాతావరణం అతను మాత్రం ఎంతో దిగులుగా మనశ్శాంతి కరువైన వాడిలా ఉన్నాడు. చెట్లపై నుండి పక్షుల కిలకిలారావములు వినిపిస్తున్నాయి. ఆ చెట్లపై నుండి పడుతున్న ఆకులు ఆ క్రిందిని ఉన్న కొలను అలలను స్పర్శిస్తున్నాయి. ఆ అలల కదలికలో అనీల్‌కు తన గతం గుర్తుకొస్తున్నాది.

– 0 – 0 –

అనీల్ తండ్రి ఒక కోట్లాధికారి ఠాకూర్ జర్నల్‌సింగ్ మహారాజు. కాని అతను కొన్ని వ్యసనాలకు బానిస. ఎపుడూ మద్యం సేవిస్తూ తూలుతూనే ఉండేవాడు. సరిగ్గా అనీల్‌కి మూడు సంవత్సరాల వయస్సులో అతని తల్లికి క్షయ రోగం వచ్చింది. ఆరోజుల్లో క్షయ చాలా పెద్ద జబ్బు. ఎంతో డబ్బు ఉన్నవాళ్ళు మాత్రమే దాని నుండి బయట పడగల్గేవారు. కానీ అనీల్ తండ్రి తన దుర్వ్యసనాలతో ఆమెని నిర్లక్ష్యంచేశాడు. ఆమె జబ్బుకి సరియైన సమయంలో మందులిప్పించలేదు. ఫలితం ఆమె మృత్యువుకి చేరువైంది. ఆనాటి నుండి అనీల్‌కి జ్ఞానం వచ్చేంతవరకూ ఎలాబ్రతుకు గడిచిందో తెలియదు. తన ఇంట్లో పనివాడు రామయ్యదగ్గరుండి అనీల్ బాగోగులన్నీ చూసేవాడట. అలా పదవ తరగతి వరకూ పూర్తిచేశాడు.

కాలేజీలో చేరే వయస్సు వచ్చింది. తన తండ్రి దగ్గరకు వెళ్ళేసరికి అతను ఎపుడూ దుర్వ్యసనాలకు బానిసై మద్యం సేవిస్తూ, తూలుతూ మాటాడడానికే అసహ్యమనిపించేలా ఉండేవాడు. ఈ పరిస్థితిని చూడలేక అనీల్ కొంతకాలం ఇల్లువదలి బయటకు వెళ్ళిపోయాడు.

కానీ అనీల్‌కు చదువంటే మక్కువ. ఎలాగైనా డిగ్రీ పూర్తి చేయాలని ఆకాంక్ష. అందుకు తన దగ్గర ధనం లేదు. ఎలాగోలా తన తండ్రికి నచ్చజెప్పి తనని కాలేజ్‌లో చేర్పించమని బ్రతిమలాడాలని ఆ ఇంటికి బయల్దేరాడు. ఆ ఇంటికి చేరే సరికి తన తండ్రి అసహ్యమైన స్థితి చూసి ఎదురుగా కొడుకు ఉన్నాడే అన్న జ్ఞానం కూడ లేకుండా ప్రవర్తించే సరికి ఏం మాట్లాడాలో తెలియలేదు అనీల్‌కి.

కాని అతని తండ్రే అనీల్‌ని పలకరించాడు. "ఏం కావాలి ? ఎందుకువచ్చావు. మై బాయ్" ? అడిగాడు అనీల్‌ని.

"నేను కాలేజ్‌లో చేరుదామనుకున్నాను నాన్నా, దానికి మీ సహాయం కావాలి " అనీల్ సమాధానమిచ్చాడు.

" అలాగే నువ్వుకూడా నాతోనే ఉండు. ఈ ఆస్తంతా నీ కోసమే. నీకు కావలసినట్లనుభవించు. మనకి చదవాల్సిన అవసరమేముంది " తండ్రి సమాధానం.

"అందుకు నాకు కొన్ని సూత్రములు ఉన్నాయి. అనీల్ బదులిచ్చాడు.

"సూత్రాలా ? సిద్ధాంతాలా ? అవి అన్నంపెట్టవు రా ... మై బాయ్ ... నీ సూత్రాలు పద్ధతులే నీకు ముఖ్యం అనుకుంటే వాటితోటే నువ్వు బ్రతుకు. ఏనాడైతే వాటికి దూరమవుతావో అపుడే నా దగ్గరకిరా " తండ్రి సమాధానం చాలా కర్కశంగా ఉందీసారి.

అనీల్ ఈ సమాధానం తండ్రినదవడిక జీర్ణించు కోలేకపోయాడు. బయటికి వెళ్ళిపోయాడు. ఈసారి ఎట్టి పరిస్థితులలోనైనా ఈ ఇంటికి రాకూడదని నిశ్చయిం చుకున్నాడు.

నేను ఒక్కడినే ముక్తిపొందటం కాదు, నాతోటి అందరూ ముక్తిపొందటం కోసం పాటుపడతాను - భక్తప్రహ్లాద

బాబూ ! అనీల్ అన్న పిలుపుతో, గతంలోంచి ఈ లోకంలోకి వచ్చాడు అనీల్.

అది రామయ్య గొంతు. బాబూ ! నాన్నగారితో గొడవపడి వచ్చేశావుట కదా ! నన్నుకూడా పనిలో నుంచి తీసేశారు మీ నాన్నగారు. నీకు వత్తాసు పలికా నని. మీ అమ్మ దేవత బాబూ ! ఆ తల్లికోసమైనా నీకు నేను సాయం చేత్తాను. బాబూ. నువ్వు చదువుకోవాలి. పెద్ద పెద్ద చదువులు చదువుకోవాలి. ఇవిగో మీ నాన్నగారు నన్ను పనిలో తీసేసినప్పుడు నాకిచ్చిన పైసలు. వీటితో నిన్ను చదివిత్తాను బాబూ ... పద ఇంటికి .... అంటున్న రామయ్యని చూస్తోంటే అనీల్‌లో మళ్ళీ ఆశ చిగురించింది.

**- 0 - 0 -**

కాలేజీ క్రొత్తవారి రాకతో చాలా సందడిగా ఉంది. చాలామంది క్రొత్త క్రొత్త బట్టలతో, పుస్తకాలతో, కాలేజీ లోకి వస్తూ ... చాలా ఉత్సాహంగా కనిపిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ఏదోఒక సందడితో, సరదాతో కాలేజీలో అడుగుపెడ్తున్నారు. ఆసమయంలో అనీల్ చాలా దిగులుగా, దిక్కులు చూస్తూ గేటులోంచి లోనికి ప్రవేశిస్తున్నాడు. సరిగ్గా అదే సమయానికి అటుగా హడావిడిగా వస్తున్న ఒక అమ్మాయి అనీల్‌ని ఒక్కసారిగా ఢీకొంది. దానితో ఆమె పుస్తకాలన్నీ క్రిందపడిపోయాయి. ఒక్కొక్కటిగా పుస్తకాలని తీసుకుంటున్న ఆమెను అలా చూస్తూ మైనపు బొమ్మలా ఉండిపోయిన అనీల్‌ని ఆమె ఏదో భాషరాని దానిలా అంటోంది. తిడ్తోంతో లేక మాట్లాడుతోందో తెలియని స్థితిలో ఉన్న అనీల్ అలానడుస్తూ క్లాస్‌రూమ్ లోకి చేరుకున్నాడు. ఆ అమ్మాయిని మరచిపోవటం అనీల్‌కి సాధ్యం కావటం లేదు. అలా అతనికి చదువుమీద శ్రద్ధ క్రమశిక్షణా తగ్గింది. మూడు రోజులుగా ఆమెని వెతుకుతున్నా ఆమె ఎక్కడా కనపడలేదు. ఆరోజు కాలేజీ నుండి ఇంటికి బయలు దేరుతున్న సమయంలో ఆకాశం మేఘావృతమైంది. హఠాత్తుగా చిన్న చినుకులు ప్రారంభమై వర్షం పెరిగి పెద్దదైంది. ప్రక్కని ఉన్న పార్కులోకి పరిగెత్తాడు అనీల్. కొంతసేపు గడిచాక వాన వెలిసింది. ఇక బయల్దేర బోతుండగా ... ప్రక్కనే ఒక అమ్మాయి బెంచీమీద కూర్చొని నీటిబుడగలతో ఆడుకుంటోంది... తలత్రిప్పి ఆమెవైపు చూసేసరికి అనీల్‌కి కాలేజ్‌లో మొన్న కనిపించిన అమ్మాయి

# దేహమే దేవాలయం

–“ నెల్లుట శ్రీ” (నివాస్‌రావు)

మానవత్వం కిరీటంగా
మంచితనమే కవచంగా
ధైర్యమే కృపాణంగా
ఆత్మ విశ్వాసమే ఆయుధంగా
జీవిత పోరాటంలో
గెలుపు నీకైవసం చేసుకో

నీలో పెరిగే రాక్షసత్వాన్ని
అత్యాశల వలయాలను
కుత్సిత కుతంత్రాల
ఆవేశాల కట్టడాలను
కూల్చివేసుకో

నీ దేహం దేవాలయంగా
నీ మనసొక దైవంలా
నీ హృదయకుసుమాన్ని వికసించనీ గులాబీలా
అప్పుడే అంతః శత్రువు నోడించు
శత్రువులను మార్చుకో మిత్రులుగా
అప్పుడే నీ జీవితం
ఒక నందన వనం

✿✿✿

త్యాగం చేయటం వల్ల కలిగే సుఖశాంతులు, సంతృప్తి సంతోషాలు మరి దేనివల్లా లభ్యంకావు.

గుర్తొచ్చింది... మళ్ళీ చూసి ఆమె... ఈమె ఒక్కరే అని గుర్తుపట్టి ... మీరు ... ఇక్కడికి ఎలా వచ్చారు ? అడిగాడు అనీల్.

మీరు వచ్చినట్లే అని చెప్పి .. చిన్నగా నవ్వింది ... ఆమె.

ఆ నవ్వులో నవరత్నాలు రాలడం కనిపించిందేమో అనీల్‌కి కాసేపు అలాగే ఉండిపోయాడు... తర్వాత ... మీపేరు ? అడిగాడు...

శోభ అని చెప్పి వెళ్ళ బోయిన ఆమె చేతినిపట్టుకొని లాగాడు అనీల్. ఆ హఠాత్తుపరిణామాన్ని ఊహించని ఆమె ప్రతిఘటించబోయి ఆగిపోయి మరి మీ పేరు అడిగింది...

అనీల్ చెప్పాడు....

అలా ప్రారంభమైన వారి పరిచయం ప్రేమగా మారడ ఆనికి ఎన్నో రోజులు పట్టలేదు. కాని వారి ప్రణయం చాలా రోజులు నడిచింది. అనీల్ రానినాడు శోభకి నిద్రగాని.. ఆకలి గాని ఉండదు. ఆమెని కలవనిదే అతనికి రోజుగడవదు. ఇలా పెరుగుతున్న ప్రేమకి ఒకరోజు ఆటంకం వచ్చింది. అనీల్ ని చేరదీసిన రామయ్య అస్తమించారు. ఆ బాధని దిగమ్రింగుకొని మరల వారి ప్రణయాన్ని కొనసాగించారు. ఆ సంవత్సరాంతపు పరీక్షలు ఇద్దరివీ పూర్తయ్యాక వేసవి శెలవులు ప్రారంభమయ్యాయి. శోభ ఇన్నాళ్ళూ హాస్టలులో ఉండటంవల్ల ఇక రెండు రోజులలో తన ఊరుకి వెళ్తుంది అనే వార్త అనీల్ చెవిలో పడింది. ఆమెని కలుసుకోవాలని హాస్టలుకి వెళ్ళాడు అనీల్ .

అక్కడ శోభ స్నేహితురాలు శోభ బజారుకెళ్ళింది. నీకు ఈ ఉత్తరం ఇమ్మంది అని చెప్పి అనీల్‌కి ఒకకవరుని అందించింది. అంతేకాక ఇకమీదట నిన్ను కలుసుకోవటం కుదరదు అని చెప్పమంది శోభ అని చెప్పింది. అనీల్ ఆకవరు తీసుకుని ఇంటికి బయలుదేరాడు. రాత్రి తొమ్మిది గంటలైంది. ఇంట్లో కూర్చొని కవరు ఇప్పి చదవడం ప్రారంభించాడు.

ప్రియమైన అనీల్‌కు,

ఎంతో బాధ నిండిన హృదయంతో, వికలమైన మనస్సుతో నేను ఈ ఉత్తరం వ్రాయడానికి నిశ్చయించాను. నాకు కోట్లాధికారియైన ఒక ముసలి మనిషితో పెళ్ళి మావాళ్ళు ఖాయం చేశారు. నేనిక నిన్ను కలుసుకోలేను. నువ్వు మాత్రం మనమధ్య గడిచిన ప్రేమని... మనం మాట్లాడుకున్న మాటల్ని చేసుకున్న బాసలని మఱచిపోవు అనుకుంటున్నాను. నువ్వు అలా మఱచిపోయేవాడివి కాదని నా అభిప్రాయం. కాని నన్ను మరచిపొమ్మని నీకెలా చెప్పాలో నాకు తెలియడం లేదు. నీ హృదయంలో ఎప్పుడూ నేనుంటాను. నా హృదయంలో ఎపుడూ నువ్వుంటావు. కాని మన ఊహలు, బాసలు గాలిలో మేడలుగానే మిగిలిపోయాయి.

ఇది ఒక కలగా భావించి నువ్వు మఱచిపోడానికి ప్రయత్నించు. అంతేకాని నువ్వు నీ జీవితాన్ని పాడుచేసుకోకు. నాకు తెలియదేమో అనుకొన్నావు. కానీ నీకు సిగరెట్టు త్రాగే అలవాటుందని నాకు తెలిసింది. ఆ అలవాటు మానుకో. ఎందుకంటే అది నిశ్శబ్దంగా ప్రాణాలను తీస్తుంది. ఆ అలవాటుని మానటం నువ్వు నాకిస్తున్న బహుమానంగా భావించు. నాకు తెలుసు నీకు మంచి భవిష్యత్తు ఉంది. నువ్వు తలుచుకుని ప్రయత్నిస్తే ఎంతో ఎత్తైన శిఖరాలకు ఎదగగలవు. నీ సమక్షంలోనే నేను హాయిగా ఉండగలను. కాని ఇపుడు నేనెవ్వరి కోసం అలా ఉండాలి. అని నేను నా పెళ్ళిని మానుకో గల్గుతున్నానా ? నన్ను అర్థం చేసుకో ? నీకో సామెత చెప్పనా ? 'ప్రేమత్యాగాన్ని తప్ప మరేదీ కోరుకోదు" ఇవన్నీ గుర్తుంచుకొని నీ భవిష్యత్తుని తీర్చిదిద్దుకో. పాడుచేసుకోకు. బాగా బ్రతికిపైకి రావడానికి ప్రయత్నించు.

నీ హృదయేశ్వరి

శోభ ....

చదువుతున్న అతనికి కళ్ళలో నుండి అప్రయత్నంగా కన్నీళ్ళు కారి పాదాల మీదపడ్డాయి. ఒక్కసారిగా భూమి కంపించినట్లైంది. తేరుకున్నాక ఊరిని వదలిపెట్టి

వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాడు. అలా వెళ్ళిన అతను ఎక్కడా ఉండలేక పోయాడు. తిరిగి రాయ్‌పూర్‌కి వచ్చి వీధుల్లో తిరుగుతూ తిరగలేక ఒక చెట్టుక్రింద కూలబడ్డాడు. ఆ రాత్రి నిశ్శబ్దంగా ఉన్న ఆ ప్రాంతం నుండి....

ఒక్కసారిగా ... **అనీల్** .. అన్న మాటలు వినిపించి అటు ప్రక్కగా చూశాడు..

అతని తండ్రి ఠాకూర్ జర్నల్‌సింగ్.. అప్రయత్నంగానే నాన్నా ... నువ్వా.. అన్నాడు

ఇపుడు అతని తండ్రి త్రాగుబోతులా లేడు .. హుందాగా.. సగటు మనిషిలా కనిపించాడు అనీల్‌కి.

బాబూ ... నేను అన్ని అలవాట్లని మానుకున్నాను రా ... ఇన్నాళ్ళూ త్రాగుడికి బానిసనై... ఏమమత, అనురాగాలను పోగొట్టుకున్నానో తెలిసిందిరా... ఒకర్ని పెళ్ళిచేసుకో బోతున్నాను... నువ్వింక ఎక్కడికీ వెళ్ళనవసరం లేదు. మాతోనే ఉండి నీ చదువు పూర్తి చేసుకుందువు గాని రా ... అంటూ ఇంటికి తీసుకెళ్ళాడు. అదిగో ఆవిడే నీకు కాబోయే అమ్మ ఆశీర్వాదం తీసుకో అన్నాడు.


అనీల్ ఆమె పాదాలపై పడి ఆశీర్వాదం తీసుకుని పైకి చూసేసరికి తన కాలి క్రింద భూమి ఒక్కసారిగా కదిలినట్లనిపించింది.

ఎందుకంటే ఆమె ఎవరో కాదు ... శోభ ....

మళ్ళీ అనీల్ ఆ ఇంటినుండి బయట పడ్డాడు. రోడ్డుమీదకి వచ్చాడు. పగిలిన హృదయంతో రోడ్డుక్రాస్ చేయబోయిన అతనిని అటువైపుగా వేగంగా వస్తోన్న ఒక లారీ ఢీకొంది. ఫలితం మృత్యువు. శోభా... శోభా... నా తల్లి ... అంటూ కన్నుమూశాడు... అనీల్ ఆశవం గుర్తుపట్టలేనట్టుగా మారింది. మున్సిపాలిటీ అధికారులు చివరకు ఆ శవానికి అంత్య క్రియలు జరిపించారు.

ఈ సంగతి తెలియని శోభ మాత్రం అనీల్ కోసం అలా ఎదురుచూస్తూనే ఉంది. ఏనాటికైనా అనీల్ వస్తాడని తనని అర్థంచేసుకుంటాడని జీవిత భాగస్వామిగా అతనిని ఓదార్చలేని ఆమె ఒక తల్లిగా అతనిని ఓదార్చ వచ్చని అలా ఎదురు చూస్తూనే ఉంది.

కాని ఆమెకి తెలీదు. అనీల్ ఇక ఎప్పటికీ రాలేని దూరతీరాలకి చేరుకున్నాడని.



చిత్రం - శ్యాం విజయ్

ఆకలితో అలమటిస్తున్న వ్యక్తి గోపాలుడి భజనలను ఏం చేస్తాడు? - సమర్థరామదాసు